శతజయంతి వేడుకల సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి టిడిపి నాయకులు పూలమాలవేసి ఆదివారం టిడిపి నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం టిడిపి నాయకుడు కోటపాడు శివరాం రెడ్డి మాట్లాడుతూ ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు జరుపుకోవడం ఎంతో ఆనందకరంగా ఉందని ఆనాడు ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ ఏర్పాటు చేసి తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి వచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీకి దక్కిందని, టిడిపి బడుగు బలహీన వర్గాల కోసం పార్టీ పుట్టిందని తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహానీయుడు ఒక్క నందమూరి తారక రామారావుకి ఆ అవకాశం దక్కిందని కోటపాడు శివరాం రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కోటపాడు శివరామిరెడ్డి, ఇటిక్యాల శివారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, సత్యం రెడ్డి, నాగార్జున రెడ్డి, ఆఫీసు గోపాల్, వెంకటేష్, నాగన్న, నారాయణ,అంజి, శ్రీనివాసులు, శేఖర్,విద్యాసాగర్,ఇంకా తదితర నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చివరి శ్వాస వరకు ప్రజా సేవకే అంకితం

**దివంగత ఎమ్మెల్సీ చల్లా భగీరథ రెడ్డి జయంతి వేడుకలు**
**జడ్పిటిసి సభ్యురాలు చల్లా శ్రీ లక్ష్మి**



**కొలిమగుండ్ల, మే 28 (యదార్థవాది)** అవుకు పట్టణంలో దివంగత ఎమ్మెల్సీ చల్లా భగీరథ రెడ్డి 47వ జయంతి వేడుకల సందర్భంగా జడ్పిటిసి సభ్యురాలు చల్లా శ్రీ లక్ష్మి తన కుమారులతో కలిసి చల్లా ఫామ్ హౌస్ లో ఉన్న చల్లా భగీరథ రెడ్డి సమాధి వద్ద ఆమె ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని జెడ్పిటిసి సభ్యురాలు చల్లా శ్రీలక్ష్మి, తన కుమారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చల్లా శ్రీలక్ష్మి మీడియాతో మాట్లాడుతూ చల్ల భగీరథరెడ్డి ప్రజలకు అనేక సేవల అందించారని ఆయన అడుగు జాడల్లోనే నడుస్తానని, ముఖ్యమంత్రి ఆశీస్సులు, ప్రజల ఆశీస్సులు ఉన్నంతకాలం నేను నిరంతరం ప్రజలకు సేవ చేస్తానని చల్లా శ్రీలక్ష్మి అన్నారు. ఈ కార్యక్రమంలో చల్లా విక్రాంత్ రెడ్డి చరణ్ రెడ్డి, ఇంకా చల్లా అభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ జయంతి వేడుకలు



**రామడుగు, మే 28 (యదార్థవాది)** రామడుగు మండల కేంద్రంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అమీరిశెట్టి సుధాకర్ పార్టీ జెండా ఎగురవేసి ఎన్టీయార్ చిత్ర పటానికి పుల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించి అనంతరం మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ స్థాపించి తెలుగువారి ఆత్మ గౌరవాన్ని నలు దిశల చాటి చెప్పిన మహనీయులు ఎన్టీయార్. పార్టీ స్థాపించిన 9 నెలలకే ప్రభుత్వం ఏర్పాటు చేసి కుడు,గూడు, గుడ్డ అనే నినాదంతో ప్రజల ముంగితనే పరిపాలన సాగించిన మహనీయులు ఎన్టీయార్. బడుగు బలహీనర్గాలకు పక్కా ఇళ్లు నిర్మించి మహిళలకు ఆస్తిలో సమన హక్కు రెండు రూపాయలకే కిలో బియ్యం జనతా వస్త్రాలు, మద్యపాన నిషేధం లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి అమలు చేసిన ఘనత ఎన్టీయార్ దే.ప్రజల సౌలభ్యం కోసం పటేల్ పట్వారీ వ్యవస్థను రద్దు పరిచి మండల వ్యవస్థను ఏర్పాటు చేసిన ఘనత ఎన్టీయార్ ది.ప్రతి తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలి.ఈ సందర్భంగా ఎన్టీయార్ కు భారత రత్న ఇవ్వాలని రామడుగు మండల తెలుగుదేశం పార్టీ పక్షాన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పూరెల్ల గోపాల్ గౌడ్ మండల పరిషత్ ఉపాధ్యక్షులు, సీనియర్ నాయకులు కోరే గట్టయ్య,మండల ప్రధాన కార్యదర్శి అనుపురం వెంకటేష్ గౌడ్, ఎడపల్లి హరీష్ ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకులు, ఐటీడీపీ రాష్ట్ర నాయకులు పూరెల్ల మనోజ్ గౌడ్,సీనియర్ నాయకులు అనూపురం పర్శరం,శ్రీను, వెంకటేష్, జాడి కనుకయ్య వన్నారం,వేముల నర్సయ్య,యమ అరుణ్ భగత్ తదితరులు పాల్గొన్నారు.



**మల్కాజ్గిరి నియోజకవర్గ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు స్ఫూర్తితో ప్రేరణ పొంది వినాయక నగర్ డివిజన్ పరిధిలోని అంబేద్కర్ నగర్ మస్జిద్ గల్లీలో ఒక నిరుపేద మహిళ మరణించగా విషయం తెలుసుకున్న టిఆర్ఎస్ నాయకులు మానవత దృక్పథంతో స్పందించి తమ వంతు సహాయం అందజేశారు.**
*-మల్కాజ్గిరి, మే 28 (యదార్థవాది)*

## వెలమ సంఘం నేతలకు సన్మానం



**కరీంనగర్ రూరల్, మే 28 (యదార్థవాది) :** కరీంనగర్ కి వచ్చిన ఎమ్మెల్సీ దామోదర్ రావు, తిరుమల తిరుపతి దేవస్థానం డైరెక్టర్ భాస్కర్ రావు కరీంనగర్ జిల్లా కేంద్రానికి విచ్చేసిన సందర్భంగా కరీంనగర్ పద్మనాయక వెలమ సంఘం ఆధ్వర్యంలో స్వాగతం పలికి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పద్మనాయక వెలమ సంఘం అధ్యక్షులు జువ్వాడి మన్మోహన్ రావు, కార్యవర్గ సభ్యులు సుంకిశాల సంపత్ రావు, వంగపల్లి వెంకట నారాయణ రావు, గంద్ర భాస్కర్ రావు, కల్వకుంట్ల ప్రమోద్ రావు తదితరులు పాల్గొన్నారు.

భాగ్యనగర్,తదితర చోట్ల జరిగిన కార్యక్రమాల్లో బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పాల్గొని ఎన్టీఆర్ కు ఘనంగా నివాలర్పించారు. ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ,ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు, కార్పొరేటర్లు నార్నె శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ఎంపీ నామ పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళ్ళుర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలుగు జాతి రత్నం ఎన్టీఆర్ అని కొనియాడారు. ప్రజలే నా దేవుళ్ళు అని నమ్మిన గొప్ప



ప్రజా నాయకుడని అని నామ పేర్కొన్నారు. వివేకానంద నగర్ లో నందమూరి తారక రామారావు శతజయంతి సందర్భంగా హైదరాబాద్ లోని వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వివేకానంద నగర్ కాలనీ

## ఘంటసాల మండలంలో.. ఉచిత వైద్య శిబిరం

**విజయవాడ, మే 28 (యదార్థవాది)** కృష్ణాజిల్లా ఘంటసాల మండలం ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన 502 మంది రోగులకు వైద్య సేవలు ఘంటసాల ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల సందర్భంగా రోటరీక్లబ్ ఆఫ్ విజయవాడ, ఎన్టీఆర్ అభిమానులచే ఘంటసాలలోని మహాత్మాగాంధీ జడ్పీ హైస్కూల్లో నిర్వహించిన ఉచిత మెగా వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్, ఎన్టీఆర్ జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ సమరం, రోటరీక్లబ్ ప్రతినిధులు, టీడీపీ నేతల కలసి వైద్య శిబిరాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. డయాబెటిక్, జనరల్ విభాగం, కంటి, ఆర్థోపెడిక్, రక్త పరీక్షలు, బిపి, షుగర్, ఇసిజి, గుండె సంబంధిత వ్యాధులు, వివిధ విభాగాలకు సంబంధించిన వైద్య నిపుణులు 502 మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులను అందజేశారు. విజయవాడ ఏజీఆర్ హాస్పటల్ వైద్యులు డాక్టర్ నాగేశ్వరరావు, వాసవీ నర్సింగ్ హోమ్ వైద్యులు డాక్టర్ సమరం, శ్రీకర్ హాస్పటల్స్ ఆర్థోపెడిక్ వైద్యులు డా.గురునాథ రెడ్డి, విన్ విజన్ కంటి ఆసుపత్రి వైద్యులు స్వరూప్, రోటరీ క్లబ్ ఉయ్యూరు ఐ హాస్పటల్, ఆయుష్ హాస్పటల్స్ వైద్యులు ఎన్.శ్రీకాంత్ (జనరల్ విభాగం), ఆంధ్రా హాస్పటల్ వైద్యులు డా.రమేష్ (గుండె వైద్య



నిపుణులు), ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ విజయవాడ వారిచే రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. రోటరీక్లబ్ ఆఫ్ విజయవాడ అధ్యక్షులు నాగరాజు, డైరెక్టర్ మూల్పూరి రాంగోపాల్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం జరుగగా, ఘంటసాల గ్రామ ఉపసర్పంచ్, టీడీపీ యువ నాయకులు అయినపూడి భానుప్రకాష్ వైద్య బృందానికి, రోగులకు అవసరమైన ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ ఉపాధ్యక్షులు గొర్రెపాటి వెంకట రామకృష్ణ, మాజీ పీఏసీఎస్ అధ్యక్షులు బండి పరాత్పరరావు, సర్పంచ్ బి.వెంకటేశ్వరమ్మ, టీడీపీ నేతలు గుత్తికొండ వరప్రసాద్, పరిశే చలపతి, జి.శ్రీనివాస్, షామియానా బాషా, సోలే శ్రీను, దిరిశం సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత పరిశుభ్రతతో.. ఆరోగ్యాలు పదిలం

- **మౌనం వీడండి ప్యాడ్స్ వాడండి**
- **రుతుక్రమంపై బాలికలకు అవగాహన**
- **హాజరైన మహిళ కార్పొరేటర్లు బోడిగే స్వాతి బైటింటి శారద**



**మేడిపల్లి, మే 28 (యదార్థవాది)** మారుతున్న కాలానికి అనుగుణంగా వ్యక్తిగత పరిశుభ్రతపై బాలికలు శ్రద్ధ పెట్టాలని, పీరియడ్స్ అనేవి అత్యంత సహజసిద్ధమైన ప్రక్రియ అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలని మేయర్ జక్క వెంకట్ రెడ్డి అన్నారు. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బస్తీ దవాఖాన యందు కౌమార బాలికలలో రుతుక్రమ పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడంతో పాటు ఉచితంగా శానిటరీ ప్యాడ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు బోడిగే స్వాతి బైటింటి శారద మాట్లాడుతూ పీరియడ్స్ గురించి బహిరంగంగా మాట్లాడడం ఏమాత్రం తప్పుకాదని, ఈ విషయాన్ని గురించి మాట్లాడేందుకు సిగ్గుపడాల్సిన పనిలేదన్నారు. సరైన అవగాహన లేకపోవడంతో పీరియడ్స్ సమయంలో వ్యక్తిగత పరిశుభ్రతలో లోపాలు ఏర్పడతాయని, తద్వారా అనేక ప్రమాదకరమైన వ్యాధుల బారినపడే ప్రమాదం ఉందన్నారు. పీరియడ్స్ నిర్వహణలో పాతపద్ధతులకు దూరంగా ఉండాలని సూచించారు. మేయర్ జక్క వెంకట్ రెడ్డి మాట్లాడుతూ మహిళా కార్పొరేటర్ల సూచనల మేరకు నగర పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలు, పబ్లిక్ టాయిలెట్స్ మొదలైన ప్రదేశాలలో బాలికలు, మహిళలల కోసం శానిటరీ ప్యాడ్స్ వెండింగ్ మెషిన్‌తో పాటు ఇన్సినేటర్‌ను త్వరలో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సమాజంలో మార్పు కోసం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ ను పరిశుభ్రమైన నగరంగా నిలపాలని ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. అవసరమైతే మహిళల కోసం మరిన్ని అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ డి ఎం హెచ్ ఓ శ్రీనివాస్, కార్పొరేటర్లు ఏంపల్ల అనంత రెడ్డి, దొంతిరి హరిశంకర్ రెడ్డి, బచ్చ రాజు, నాయకులు ఈశ్వర్ రెడ్డి, సానిటరీ ఇన్స్పెక్టర్ జానకి, డాక్టర్ భార్గవి, సీనియర్ నర్స్ మోనిక, ఆశా వర్కర్స్ విజయలక్ష్మి జ్యోతి షాహీదా తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట

**ఘనంగా అమ్మవారి కళ్యాణం**
**పెద్ద ఎత్తున హాజరైన భక్తులు**



**సైదాపూర్, మే 28 (యదార్థవాది) :** కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం దుద్దెనపల్లి గ్రామంలో పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని ముదిరాజ్ కులస్తులు ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూజారులు కుర్జీ శ్రీనివాస్,కుర్జీ ఆదిశేషువర్ధన స్వామి బృందం ఉదయం నుండిఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ఆవరణంలో పెద్ద ఎత్తున హోమాన్ని కాల్చడంతో పాటు యంత్ర ప్రతిష్టాపన, కలుష ప్రతిష్టాపన నిర్వహించిన అనంతరం డప్పు చప్పుల మధ్య శివసత్తుల పూనకాల మధ్య పెద్దమ్మ తల్లి విగ్రహాన్ని ప్రతిష్టించారు. అనంతరం అమ్మవారి కళ్యాణాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. పెద్దమ్మ తల్లి జాతర సందర్భంగా ఊరంతా పండుగ వాతావరణం నెలకొంది. జాతరకు విచ్చేసిన భక్తులకు పెద్ద ఎత్తున మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పెసరి సంపత్ మాట్లాడుతు దాదాపు



40లక్షల రూపాయలతో పెద్దమ్మతల్లి ఆలయాన్ని అన్ని హంగులతో నిర్మించినట్లు తెలిపారు. హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్ ఆలయానికి శంకుస్థాపన చేశారని,భూమి పూజ చేసిన సంవత్సరంలోపే ఆలయా నిర్మాణాన్ని విజయవంతంగా పూర్తి చేసుకొని అమ్మవారి విగ్రహ ప్రతిష్ట చేసుకోవడం సంతోషంగా ఉందని,సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా సంపత్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పెసరి సంపత్, గౌరవ అధ్యక్షుడు గూళ్ల వెంకటయ్య, ఉపాధ్యక్షులు గూళ్ల రమేష్, కోశాధికారి కుందేళ్ళ సమ్మయ్య, నీల శీను,పొన్నం వెంకటయ్య,నీల కృష్ణ,గూళ్ళ శ్రీను,రొయ్యల జనార్ధన్,నేల్లి శ్రీనివాస్,వార్డు సభ్యుడు పర్శవేని విజయ్, సభ్యులు రొయ్యల శ్రీను,అప్పిస శంకర్,గుల్ల శీను,నెల్లి శ్రీను, జర్నలిస్ట్ నెల్లి రాజు,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల ప్రదాత ఎన్టీఆర్



**భీమిలి, మే 28 (యదార్థవాది)** ప్రజల ఆశాజ్యోతి సంక్షేమ పథకాల ప్రదాత నందమూరి తారక రామారావు అని భీమిలి జోన్ మూడవ వార్డు కార్పొరేటర్ గంటా అప్పలకొండ అన్నారు. ఎన్టీఆర్ సత జయంతి ఉత్సవాలు సందర్భంగా మూడవ వార్డు జనరల్ సెక్రెటరీ గొలగాని నరేంద్ర కుమార్ తెలుగు యువత అధ్యక్షులు అప్పలనాయుడు కనకాల అప్పల నాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జయంతి కార్యక్రమానికి కార్పొరేటర్ గంట అప్పలకొండ ముఖ్య అతిథిగా విచ్చేశారు. చిన్న బజార్ జంక్షన్లో ఉన్న నిలువెత్తు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం కేక్ కట్ చేయడమైనది. అనంతరం మీడియాతో మాట్లాడుతూ వందేళ్ల ఎన్టీఆర్ జీవితం ప్రజల గుండెల్లో సుస్థిరమైన స్థానాన్ని ఏర్పాటు చేసుకుందని సినీ కథానాయకుడుగా రాజకీయ ప్రముఖుడిగా ప్రజలతో మమేకమై యుగ పురుషుడిగా నిలిచిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. తెలుగుదేశం పార్టీని స్థాపించి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన క్షణం నుండి అనుక్షణం పేదల లబ్ధికోసం వారి సంక్షేమ పథకాల అమలు కోసం తపించేవారని అన్నారు. అలాంటి మహానటుడు ఈ నేలపై పుట్టడం మన అదృష్టమని కార్పొరేటర్ గంట అప్పలకొండ అన్నారు. జనరల్ సెక్రెటరీ గొలగాని నరేంద్ర కుమార్ మాట్లాడుతూ నినాదంతో కూడు గూడు గుడ్డా నిదానదంతో పార్టీని స్థాపించి అధికారంలోకి వచ్చిన తర్వాత అనుకున్న విధంగా వాటిని అమలు చేయడంలో అన్నగారు సఫలమయ్యారని అన్నారు. రాజకీయ చైతన్యానికి నాంది పలికారు అని చెప్పారు. తెలుగుదేశం పార్టీ స్థాపనతో సామాన్యులు కూడా రాజకీయాల వైపు చూసి చట్టసభల్లో అడుగుపెట్టే ఘనత ఎన్టీఆర్ సొంతమని అన్నారు.

విప్ శ్రీ ఆరెకపూడి గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. భాగ్యనగర్ కాలనీలో శ్నందమూరి తారక రామారావు శతజయంతి సందర్భంగా హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని భాగ్యనగర్ కాలనీ లో నూతనంగా ఏర్పాటు చేసిన నందమూరి తారక రామారావు నూతన విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు, ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు, కార్పొరేటర్లు నార్నె శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి పాల్గొని ఎన్టీఆర్ విగ్రహాన్ని ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ ఆవిష్కరించారు.

## ఘనంగా దశాబ్ది ఉత్సవాలు ఎమ్మెల్యే మెతుకు ఆనంద్



**వికారాబాద్, మే 28 (యదార్థవాది) :** జూన్ నెల 2 తేదీ నుండి 22వ తేదీ వరకు నిర్వహించే తెలంగాణ అవతరణ దినోత్సవం పురస్కరించుకుని శతాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ వెల్లడించారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ప్రజా ప్రతినిధులతో, బిటిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో అవగాహన సదస్సు నిర్వహించారు. సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే, బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ మెతుకు ఆనంద్ పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర అవతరణ ఉత్సవాలు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో ఘనంగా జరపాలని తెలిపారు.

## చెరువులో నుండి.. అక్రమంగా మట్టి రవాణా

**రెవెన్యూ అధికారులు ఫోన్ లేపరు**
**పోలీసులు తమకు సంబంధం లేదన్నారు**
**మనోహరాబాద్ గ్రామస్తుల ఆవేదన**



**మనోహరాబాద్, మే 28 (యదార్థవాది) :** మనోహరాబాద్ మండలంలో గత కొంతకాలంగా అక్రమంగా మట్టి రవాణా కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా కోనాయిపల్లి చెరువులో నుండి అక్రమంగా మట్టిని తవ్వి ట్రాక్టర్ల ద్వారా ఒక ప్రైవేటు పరిశ్రమలోకి తరలిస్తున్నారు. ఇది గమనించిన గ్రామంలోని తిరుపతి అనే యువకుడు చెరువు మట్టిని మీరు ఎందుకు అక్రమంగా తరలిస్తున్నారు అని అడిగితే అతని పైకి భౌతికంగా దాడికి దిగే ప్రయత్నం చేశారని యువకుడు తెలిపాడు. తను వెంటనే రెవెన్యూ అధికారికి ఫోను ద్వారా సమాచారం తెలపడంతో అతని వద్ద నుండి ఎలాంటి స్పందన లేదని, పోలీస్ అధికారికి ఫోన్ ద్వారా తెలియడంతో ఇది మాకు ఎలాంటి సంబంధం లేదని నిరాకరించారని తిరుపతి ఒక ప్రకటనలో తెలిపారు. మనోహరాబాద్ మండలం ఇండస్ట్రీ ఏరియా కావడంతో హద్దు బద్దు లేకుండా పర్మిషన్లు లేకుండా గ్రామ చెరువు అని చూడకుండా అక్రమంగా మట్టి రవాణా కార్యక్రమాలను నిర్విరామంగా కొనసాగిస్తున్నారు. అధికారులు నిమ్మకు నీరెత్తినట్టుగా పట్టి పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారు. ఇకనైనా అక్రమ మట్టి రవాణా కార్యకలాపాలు ఆపాలని మైనింగ్ ఉన్నత అధికారులు చొరవ తీసుకొని మట్టి మాఫియాపై చర్యలు తీసుకొని కొరడా ఝలిపించాలని గ్రామంలోని యువకులు తమ ఆవేదనను తెలిపారు.

## పారిశుద్ధ్యం పై నిర్లక్ష్యం కార్పొరేటర్ కళ్లెం ఆగ్రహం



**హయత్ నగర్, మే 28 (యదార్థవాది) :** కాలనీలను చెత్తరహిత కాలనీలుగా తీర్చిదిద్దాల్సిన ఎల్బీనగర్ జీహెచ్ఎంసీ సర్కిల్ 3పరిధి సూపర్ వైజర్లు పారిశుద్ధ్య కార్మికులు తమ విధుల పట్ల నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తున్నారని మండిపడ్డ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి. కాలనీలో చెత్త పేరుకుపోయి దుర్గంధ భరితంగా మారి పలు రకాల వ్యాధులకు కారణ మౌతుందన్నారు. పారిశుధ్య కార్మికుల అలసత్వం వల్ల ఎక్కడికక్కడ మురికి కుపాలుగా మారినా అధికారుల స్పందన లేకపోవడం పర్యవేక్షణ లోపంతో చోద్యం చూడడం సరికాదన్న కార్పొరేటర్ కళ్లెం. రాబోయేది వర్షాకాలం కాలనీలో పెరుకు పోతున్న చెత్త వల్ల వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందన్నారు. ఈ విషయంపై కాలనీ వాసుల నుండి తనకు తరచుగా ఫిర్యాదులు అందుతున్నాయని హయత్ నగర్ డివిజన్ లోని పారిశుధ్య వ్యవస్థపై హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం హయత్ నగర్ నూతన వార్డు కార్యాలయంలో శానిటేషన్ సూపర్ వైజర్స్ తో డివిజన్ లోని పరిశుభ్రతపై సమీక్ష సమావేశం నిర్వహించారు. కాలనీలోపేరుకుపోయినచెత్తాచెదారాన్ని ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ కాలనీలను పరిశుభ్రంగా ఉంచేలా సూపర్వైజర్స్ పర్యవేక్షిస్తూ కాలనీవాసుల నుండి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని లేని పక్షంలో చర్యలు తప్పవని కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి హెచ్చరించారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్ష కార్యదర్శులు హయత్ నగర్ భాజాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన చేపూరి సంతోష్ చారి వృత్తిరీత్యా వడ్రంగి కళాకారుడు తన అద్భుతమైన కళతో కనుమరుగైపోతున్న ఎడ్ల బండి భవిష్యత్ తరాలకు చూపించాలని తపనతో ఒక చిన్న ఎడ్లబండి టీపాయ్ ని తయారు చేసి అందరిని అబ్బురపరిచాడు.

–గంభీరావుపేట, మే 28 (యదార్థవాది)

## పీపుల్స్ ఆసుపత్రిలో.. ఉచిత వైద్య శిబిరం

### యశోద ఆసుపత్రి సౌజన్యంతో ఏర్పాటు



**ముస్తాబాద్, మే 28 (యదార్థవాది):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని పీపుల్స్ ఆస్పత్రిలో డాక్టర్ శంకర్, డాక్టర్ రాజారాం ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని యశోద ఆస్పత్రి సౌజన్యంతో పేద ప్రజలకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వైద్యులు రాజారాం మాట్లాడుతూ జిల్లాలోని పేద ప్రజలు గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం ఉచితంగా అందించాలని ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పేద ప్రజలకు ఆర్థికంగా భారం కాకూడదని మనిషికి ముఖ్యమైన అవయవాలు గుండె,ఎముకలు,మెదడు నరాలకు సంబంధించినటువంటి సమస్యలకు యశోద ఆసుపత్రి వైద్యులచే ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచిత మందులను పంపిణీ చేయడం జరిగిందని తెలియజేశారు. దాదాపు 300 మందికి పైగా వైద్య సేవలు వినియోగించుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో యశోద ఆసుపత్రి వైద్యులు చరణ్ రెడ్డి(న్యూరో)అరవింద్ (కార్డియో)యాసిర్(ఆర్థో) డి.ఎం.ఓలు శివాని, మధుక్రిష్ణ, అభిరామ్ లతో పాటు అస్పత్రి సిబ్బంది. యశోద కార్య నిర్వాహకులు నవీన్ చక్రవర్తి,విజయ్, శ్రీనివాసరెడ్డి. రవి కుమార్, అలాగే పీపుల్స్ ఆసుపత్రి వైద్య బృందం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ భవనం.. ప్రారంభోత్సవంలో అరకు ఎంపీ మాధవి



**అరకు వ్యాలీ, మే 28 (యదార్థవాది)** ఎందరో మహానుభావులు రాజకీయ గురువు చారిత్రక నిర్ణయాలకు చిరునామైన ప్రస్తుత పార్లమెంట్ భవనంలో అదేవిధంగా రానున్న కాలంలో ఎంతో మందికి ఆదర్శంగా నిలిచే విధంగా రూపుదిద్దుకున్న నూతన పార్లమెంట్ భవనంలో అరకు పార్లమెంట్ ప్రజానీకం గళం వినిపించేందుకు ఇంతటి గొప్ప అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి పార్లమెంట్ ప్రజానీకానికి ఎల్లవేళలా నేను రుణపడి ఉంటాను అని అరకు పార్లమెంట్ సభ్యురాలు గొట్టేటి మాధవి సంతోషం వ్యక్తం చేశారు.

## గాజువాకలో మన్ కి బాత్ ర్యాలీ



**గాజువాక, మే 28 (యదార్థవాది)** నరేంద్ర మోడీ నిర్వహిస్తున్న మన్ కి బాత్ కార్యక్రమానికి గాజువాక నియోజకవర్గం బిజెపి కన్వీనర్ కరణం రెడ్డి నరసింహారావు ఆధ్వర్యంలో ఆదివారం 250 మంది నాయకులు కార్యకర్తలు, తరలి వెళ్లారు. బిజెపి గాజువాక అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ రాష్ట్ర ఓబిసి మోర్చా ఆధ్వర్యంలో మహారాణిపేట రాజస్థానీ కళ్యాణమండపంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రధాని మోదీ మన్ కీ బాత్ 101వ కార్యక్రమం ప్రత్యేక ప్రసారం ద్వారా వీక్షించారన్నారు. మన్ కి బాత్ లో ప్రధాని మోదీ మాట్లాడుతూ తెలుగువారు గర్వించదగ్గ మహా ప్రజా నాయకులు మాజీ సీఎం నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా ఆయన కోసం ప్రస్తావించడం ద్వారా ప్రతి తెలుగు వారి ఆత్మ గౌరవం ఖ్యాతి ప్రపంచ వ్యాప్తంగా పెరిగిందన్నారు. అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పివిఎన్ మాధవ్ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గోపి శ్రీనివాస్ ఇంచార్జ్ సూర్యనారాయణరాజు తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు.

## ఘనంగా ఎన్టీఆర్ శత జయంతి వేడుకలు



**పెద్దపల్లి, మే 28 (యదార్థవాది)** ఉత్సవాలలో భాగంగా పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని అయ్యప్ప దేవాలయం సమీపంలో నందమూరి తారక రామారావు విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని వారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణ రావు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు, సి సత్యనారాయణ రెడ్డి ఎన్టీఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# యువతను విస్మరిస్తున్న పాలకులు

- సంక్షోభంలో వ్యవసాయ రంగం
- పోరాటాలతోనే సమస్యల పరిష్కారం
- సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్



**ఖమ్మం, మే 28 (యదార్థవాది)** పాలకులు రైతులు, యువతను విస్మరిస్తున్నారని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ తెలిపారు. ప్రధానమైన వ్యవసాయ రంగం సంక్షోభంలోకి కూరుకు పోవడం వల్లే గ్రామీణ ప్రాంతాభివృద్ధి దెబ్బతిని ఆర్థిక ఇబ్బందులు తలెత్తు తున్నాయని ఆయన తెలిపారు. సిపిఐ అనుబంధ ప్రజా సంఘాల సంయుక్త సమావేశం ఆదివారం సిపిఐ కార్యాలయంలో జరిగింది. ఎస్ కె జానిమియా అధ్యక్షతన జరిగిన సమావేశంలో పోటు ప్రసాద్ మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని పాలకులు విస్మరిస్తున్నారని వ్యవసాయ రంగ సబ్సిడీలను పూర్తిగా ఎత్తివేశారన్నారు. వ్యవసాయ రంగం సంక్షోభంలోకి కూరుకు పోతుంటే కార్పొరేట్లకు కోటాను కోట్ల రూపాయలు రాయితీలు ప్రకటిస్తూ వారి సేవలో పాలకులు తరిస్తున్నారని ప్రసాద్ ఆరోపించారు. భారతదేశ జనాభాలో సగం మంది సుమారు 80 కోట్ల మంది 40 ఏళ్ల లోపు ఉన్నారని వీరి ఉపాధి, ఉద్యోగం, సంక్షేమాన్ని గురించి పాలకులు నోరెత్తడం లేదని ఆయన అన్నారు. యువశక్తి నిర్వీర్యం కావడం ద్వారా దేశ ఉత్పాదక శక్తి క్రమేపి తగ్గుతూ వస్తుందన్నారు. భారతదేశంలో మొదటి పంచవర్షిక ప్రణాళిక నుంచి యువతకు ఉపాధి రంగాలపై ప్రత్యేక శ్రద్ధ ఉండేదని మోడీ సైతం రెండు కోట్ల ఉద్యోగాల పేరు చెప్పి అధికారంలోకి వచ్చారని ఇప్పుడు ఉపాధి, ఉద్యోగాల ఊసెత్తడం లేదని ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేయడం ద్వారా ఇక ప్రభుత్వ రంగంలో ఉపాధి కల్పనకు ద్వారాలు మూసేశారని ప్రసాద్ తెలిపారు. కార్మిక వర్గాన్ని నిర్బంధాల వైపు నెట్టివేస్తున్నారని కార్మిక చట్టాలను సవరించి ప్రశ్నించే హక్కును హరించివేస్తున్నారని ప్రసాద్ తెలిపారు. పాలకులు జనామోదం కోసం కాకుండా సంపన్న వర్గాల ఆమోదం కోసమే పాలన సాగిస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం సైతం ఇచ్చిన హామీలను విస్మరిస్తుందని ఆయన తెలిపారు. పోడు భూములకు పట్టాలు, రైతు రుణమాఫీని అమలు చేయడంతో పాటు ముఖ్యమంత్రి కేసిఆర్ ఇచ్చిన హామీ మేరకు నిరుద్యోగ భృతి కూడా ఇవ్వాలని ప్రసాద్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ హామీలను నెరవేర్చాలని, ప్రజా సమస్యలను పరిష్కరించాలని జూన్ నాలుగున కొత్తగూడెంలో జరిగే ప్రజాగర్జన సభకు వేలాదిగా తరలి రావాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, తాటి వెంకటేశ్వరరావు, రావి శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### ఎంపీ రంజిత్ రెడ్డి నికలిసిన..

# విశ్రాంత బ్యాంకు ఉద్యోగుల ఫెడరేషన్ ప్రతినిధులు

## విశ్రాంత బ్యాంకు.. ఉద్యోగులకు బేసిక్ పెన్షన్ పెంచాలి



**రాజేంద్రనగర్, మే 28 (యదార్థవాది)** 2010 కంటే ముందు పదవీ విరమణ పొందిన బ్యాంకు ఉద్యోగులందరికీ ప్రతి ఐదు సంవత్సరాలు ఒకసారి పెరగాల్సిన బేసిక్ పెన్షన్‌ను పెంచేలా చొరవ తీసుకోవాలని కోరుతూ ఆదివారం తెలంగాణ రాష్ట్ర బ్యాంక్ రిటైర్డ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. లక్ష్మణరావు ఉపాధ్యక్షులు ఎం. ఎన్.రావు ఆల్ ఇండియా బ్యాంక్ రిటైర్డ్ ఫెడరేషన్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎన్ఎస్ఎస్ రెడ్డిలు కోరారు. ఇదే విషయమై ఆదివారం చేవెళ్ల ఎంపీ డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డిని ఫెడరేషన్ ప్రతినిధుల బృందంతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ రావు మాట్లాడుతూ దేశంలో ఉన్న 2.6 లక్షల మంది విశ్రాంత బ్యాంకు ఉద్యోగులకు పెరగాల్సిన బేసిక్ పెన్షన్ గురించి పార్లమెంటులో ప్రస్తావించి న్యాయం చేయాలన్నారు. బ్యాంకులో ఉద్యోగం చేస్తూ పదవీ విరమణ పొందిన తెలంగాణ రాష్ట్రంలోని ఏడు వేల మంది విశ్రాంత బ్యాంకు ఉద్యోగులకు పెరగాల్సిన పెన్షన్ పెరగకపోవడం వల్ల చాల అన్యాయానికి గురవుతున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం రిజర్వ్ బ్యాంక్ నిబంధనల ప్రకారం 1993 లో తీసుకువచ్చిన పెన్షన్ స్కీమ్ ప్రకారం ప్రతి ఐదు సంవత్సరాలకు బ్యాంకు ఉద్యోగులకు వేతనాలు పెరిగినప్పుడల్లా విశ్రాంత బ్యాంకు ఉద్యోగులకు కూడా బేసిక్ పెన్షన్ పెంచి ఇవ్వాలన్నారు. అయితే అనేక కారణాలు చూపుతూ విశ్రాంత బ్యాంకు ఉద్యోగులకు బేసిక్ పెన్షన్ పెంచడం లేదన్నారు. దీనిపై అఖిల భారత విశ్రాంత బ్యాంకు ఉద్యోగుల ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర విశ్రాంత బ్యాంకు ఉద్యోగుల ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిరసనలు తెలుపుతూనే ఉన్నామన్నారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద రెండు సార్లు తమకు న్యాయం చేయాలని నిరసన తెలిపామన్నారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిని కలిసామని గుర్తు చేశారు. అయినా స్పందన రాక పోవడంతో దేశంలోని అందరూ ఎంపీలను ఆయా రాష్ట్రాల విశ్రాంత బ్యాంకు ఉద్యోగుల ఫెడరేషన్ ప్రతినిధులతో కలిసి సమస్యను వివరించి న్యాయం చేయాలని కోరనున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే తెలంగాణలోని ప్రతి ఎంపీని కలిసే పని పెట్టుకున్నామన్నారు. చేవెళ్ల ఎంపీ డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి సానుకూలంగా స్పందించి సమస్యను కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి దృష్టికి తీసుకు వెళ్తానని చెప్పారన్నారు. ఎంపీ రంజిత్ రెడ్డిని కలిసిన వారిలో అఖిల భారత విశ్లాంత బ్యాంకు ఉద్యోగుల ఫెడరేషన్ అధ్యక్షులు వారనాసి కృష్ణమూర్తి తెలంగాణ రాష్ట్ర విశాంత బ్యాంకు ఉద్యోగుల ఫెడరేషన్ కార్య నిర్వాహక కార్యదర్శి మహిళా వింగ్ కన్వీనర్ ప్రేమ కుమారి ధనుంజయరావులు ఉన్నారు.

# ఆన్ లైన్ లో అడ్మిషన్లు ప్రారంభం



**తూప్రాన్, మే 28 (యదార్థవాది)** తూప్రాన్ నలంద విద్యాసంస్థల కార్యాలయంతో పాటు కాలేజీని తరగతి గదులను తూప్రాన్ కుడిలిలోకి మార్చినట్లు నలంద విద్యాసంస్థల చైర్మన్ పట్లూరి వెంకటరమణ పేర్కొన్నారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండాలని ఉద్దేశంతో తూప్రాన్ పట్టణంలోకి మార్చినట్లు వివరించారు. ఈ సందర్భంగా ఆయన పి.వి.రమణ మాట్లాడుతూ నాణ్యమైన విద్య అందించడంలో ముందుంటుందని విషయానికి వస్తే, నలంద కళాశాల విజయం కోసం యువ మనస్సులను తీర్చిదిద్దడంలో అగ్రగామిగా ఉందని అత్యాధునిక సౌకర్యాలు అంకితమైన అధ్యాపకులు అకడమిక్ ఎక్సలెన్స్‌కు నిబద్ధతతో, నలంద కళాశాల తమ సామర్థ్యాన్ని అన్‌లాక్ చేయాలనే ఆకాంక్షించే విద్యార్థులకు ప్రాధాన్యత ఎంపికగా మారిందని నలంద గ్రూప్ ఆఫ్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ పి.వెంకటరమణ తెలిపారు. కార్పొరేట్ కళాశాలకు దీటుగా అసాధారణమైన విద్య మరియు సమగ్ర విద్యా కార్యక్రమాలకు నలంద కళాశాల ప్రసిద్ధి చెందిందని అన్నారు. గత 30 సంవత్సరాలుగా ఇంటర్ డిగ్రీ పీజీ చదువులను అందిస్తున్నామని ఆయన వివరించారు పేద కడుబిద విద్యార్థులకు ఫీజులలో రాయితీ కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇంటర్ అడ్మిషన్ 2023 ప్రకటనతో, కళాశాల ఔత్సాహిక విద్యార్థులకు ఉన్నత విద్యను అభ్యసించే అద్భుతమైన అవకాశాన్ని అందించాలని లక్ష్యంగా ముందుకెళుతుందని పివి రమణ తెలిపారు. నలంద రాష్ట్రంలోనే ప్రతిష్టాత్మక విద్యా సంస్థ యువ మనస్సులను పెంపొందించడం మరియు విజయవంతమైన భవిష్యత్తు కోసం వారిని సిద్ధం చేయాలనే దృక్పథంతో స్థాపించబడిన ఈ కళాశాల అత్యుత్తమ పనితీరు కనబరిచిన విద్యార్థులను ఉత్పత్తి చేయడంలో బలమైన ఖ్యాతిని కలిగి ఉందన్నారు. నలంద కళాశాల అనేది విద్యార్థులకు ఉన్నత–నాణ్యత గల విద్య మరియు శిక్షణా కార్యక్రమాలను అందించడం, వారి నైపుణ్యాలు వివిధ విభాగాలలో జ్ఞానాన్ని పెంపొందించడంపై దృష్టి సారించే ఒక విద్యా సంస్థ నలంద మాత్రమే అని నొక్కి వాక్కాణించారు. యువ మనస్సులను తీర్చిదిద్దడంలో అగ్రగామిగా ఉంది. అత్యాధునిక సౌకర్యాలు, అంకితమైన అధ్యాపకులు, అకడమిక్ ఎక్సలెన్స్‌కు నిబద్ధతతో నలంద కార్పొరేట్ కళాశాల వారి సామర్థ్యాన్ని అన్‌లాక్ చేయాలనే ఆకాంక్షించే విద్యార్థులకు ప్రాధాన్యత ఎంపికగా మారింది. అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం నుండి అధిక–నాణ్యత విద్యకు ప్రాధన్యత అత్యాధునిక మౌలిక సదుపాయాలు ఆధునిక అభ్యాస వనరులు, విజ్ఞానం నైపుణ్యాలను పెంపొందించడానికి రూపొందించ బడిన చక్కటి నిర్మాణాత్మక విద్యా కార్యక్రమాలు వివిధ పాఠ్యేతర కార్యకలాపాల ద్వారా వ్యక్తిగత వృత్తిపరమైన వృద్ధికి అవకాశాలు, మెరుగైన కెరీర్ అవకాశాల కోసం ప్లేస్‌మెంట్ సహాయం పరిశ్రమ బహిర్గతం విజయవంతమైన పూర్వ విద్యార్థులు పరిశ్రమలతో నెట్‌వర్కింగ్ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంగా నలంద విద్యా సంస్థలు పనిచేస్తున్నామని పివి. రమణ పేర్కొన్నారు.

# నేత్రదానానికి దంపతుల అంగీకారం



**మదనాపురం, మే 28 (యదార్థవాది)** మదనాపురం మండలంలోని దంతనూర్ గ్రామానికి చెందిన బేరి జయలక్ష్మి శ్రీనివాసులు తమ నేత్రాలను అందజేసేందుకు హైదరబాద్ ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రిలో ఒప్పందం చేసుకున్నారు. ఆదివారం ఆ దంపతులు సిల్వర్ జూబ్లీ వివాహ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. పెళ్ళై 25 సంవత్సరాలు అయినందున వారి కుటుంబ సభ్యుల మధ్యలో ఒక మంచి ఆలోచనను నెలకొల్పాలని భావించారు. అందుకు భవిష్యత్తులో తమ తరపున ఇతరులకు అండగా నిలవాలనే సంకల్పంతో మండలంలోని నాయకులు, బంధువులు, మిత్రులతో కలిసి ఎల్వీ కంటి ఆసుపత్రిలో నేత్రాలను ఇచ్చేందుకు అంగీకారం చేసుకున్నారు. అక్కడ ఒప్పందం కుదుర్చుకొన్న పత్రాలను మదనాపురం వైద్యాధికారిని డాక్టర్ భవాని రెడ్డికి అందజేశారు. మండల నాయకులు,వైద్య సిబ్బంది ఆ దంతులిద్దరిని అభినందించి కొనియాడారు. కార్యక్రమంలో సర్పంచ్ రామ్ నారాయణ, కౌన్సిలర్ భరత్ భూషణ్,రైతు బంధు జిల్లా సభ్యులు కారెడ్డీ రవీందర్ రెడ్డి,పిఏసిఎస్ వైస్ చైర్మన్ చీర్ల శ్రీనివాసులు,బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవ రెడ్డి,మాజీ ఎంపిటిసి జక్కుల నాగన్న యాదవ్, సీనియర్ నాయకులు మూలమల్ల ప్రవీణ్ కుమార్ రెడ్డి,హెల్త్ సూపర్ వైజర్ ప్రమీల,నాయకులు చుక్క కృష్ణయ్య, గుగ్గిల్ల రాములు, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు స్పందన కార్యక్రమం జిల్లా కలెక్టర్ పి.రాజబాబు



**మచిలీపట్నం, మే 28 (యదార్థవాది)** మచిలీపట్నం కలెక్టరేట్లో స్పందన కార్యక్రమం. కృష్ణా జిల్లా మచిలీపట్నం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి. రాజా బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా శాఖల ఉన్నతాధికారులు స్పందన కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు. డివిజన్, మండల స్థాయిలోనూ స్పందన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ప్రజలు తమ అర్జీలను మండల, డివిజన్ స్థాయిలోనూ సమర్పించ వచ్చునని కలెక్టర్ పి.రాజా బాబు పేర్కొన్నారు.

## క్రికెట్ పోటీలను ప్రారంభించిన నిరంజన్ రెడ్డి



**అబ్దుల్లాపూర్ మెట్, మే 28 (యదార్థవాది):** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అబ్దుల్లాపూర్ మెట్ మండలం అనాజ్ పూర్ గ్రామంలో ఆదివారం నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్రి నిరంజన్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని అన్నారు. ఈ టోర్నమెంట్లో గెలుపొందిన జట్టుకు ద్వితీయ బహుమతి 25వేల రూపాయలు అందజేయనున్నట్టు తెలిపారు. నియోజక వర్గంలోని అన్ని గ్రామాల జట్లు పాల్గొని టోర్నమెంట్‌ను విజయవంతం చేయాలని కోరారు. ఎండలు విపరీతంగా కొడుతున్నందున క్రీడాకారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. టోర్నమెంట్ నిర్వాహకులు మరియు ఆర్గనైజర్లు మర్రి నిరంజన్ రెడ్డిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎదుల్ల జంగారెడ్డి, రామ్ రెడ్డి, తిరుమలరెడ్డి ,ప్రదీప్ రెడ్డి, రాజు మరియు ఆర్గనైజర్లు ఆర్ వంశీ,వినోద్, వై వంశీ, శ్రీకాంత్, క్రికెట్ క్రీడాకారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదకు గ్రామస్తుల సాయం



**విజయవాడ, మే 28 (యదార్థవాది)** నిరుపేద కుటుంబం నివశించే గూడు ఈదురు గాలులకు చెదిరిపోయి నిరాశ్రయులుగా మిగిలిన బాధితులకు ఆర్థిక సాయమందించి చేదోడుగా నిలిచారు. గ్రామస్థులు, ప్రముఖ రాజకీయ నాయకులు పరుచూరి సుభాష్ చంద్రబోస్. రెండు రోజుల క్రితం కురిసిన భారీ వర్షంతోపాటు ఈదురు గాలులకు దాలిపర్రు ఎస్సీ కాలనీలో నివాసముండే కర్రా కోటి నాగులు లక్ష్మి దంపతుల గృహంపై ఉన్న రేకులు పూర్తిగా పగిలిపోయి గృహోపకరణాలు, విద్యుత్ సామాగ్రి ధ్వంసమయ్యాయి. వ్యవసాయ కూలీలుగా జీవనం సాగించుకునే వారి పరిస్థితి దయనీయంగా ఉండటంతో గ్రామస్తులు రూ.19416లు, ప్రముఖ రాజకీయ నాయకులు పరుచూరి సుభాష్ చంద్రబో రూ.10 వేల నగదును ఆదివారం సాయంత్రం వారికి అందజేశారు. ఈ సందర్భంగా పరుచూరి సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి సాయమందించటంతో గ్రామస్థులు బాధ్యతా యుతంగా వ్యవహరించటం అభినందనీయమన్నారు. తోటి వారికి సాయమందించటం మనందరి బాధ్యత అన్నారు. బాధితులు శాశ్వత గృహనిర్మాణం చేపడితే తనవంతు ఆర్థిక సహకారం అందిస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. చిర్ల రామకృష్ణ, వీరాబత్తిన రామకృష్ణ బూసి అఖిల్, చిన్నం ఆంజనేయులు, గోవాడ కిషోర్, బలుసుపల్లి ఆంజనేయులు, గోవాడ కిషోర్, బలుసుపల్లి వెంకటేష్, కనిగంటి శ్రీనివాసరావు, గోవాడ కర్ణుడు, యన్నం వేణు రూ.19,416లు నమకూర్చి సాయమందించారు. ఈ సందర్భంగా బాధితులు ఆర్థిక సాయమందించిన గ్రామస్థులకు, పరుచూరి సుభాష్ చంద్రబోస్ కు ప్రత్యేక కృతజ్ఞతలు. తెలిపారు.

యదార్థవాది NEWS తెలుగు దినపత్రిక
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ – ఆంధ్రప్రదేశ్
తెలుగు రాష్ట్రాల్లో జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా స్టాఫ్ ఫొటోగ్రాఫర్లు, జిల్లా క్రైమ్ రిపోర్టర్లు, నియోజకవర్గం ఆర్‌సీ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
సీనియర్ రిపోర్టర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును
సంప్రదించగలరు: 63025 46622 / 90107 87408

PRINTER, PUBLISHER, EDITOR AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, Printed at MEGHA Printers, H.No.11-52, Indira Nagar, Siddipet - 502 103. E-mail: yadaardhavadhieditor@gmail.com
TEL TEL No.: 02022 # 11-52, INDRA NAGAR, PRASHANTH NAGAR, SIDDIPET - 502 103. PUBLISHED FROM: HO # 1-3-183/40/46/29, GANDHI NAGAR, HYDERABAD - 500 080.